క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక


సుశ్రుత అసోసియేషన్ సభ్యులు

సనత్‌నగర్: సుశ్రుత అసోసియేషన్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ ఎస్.సారంగపాణి, అధ్యక్షుడిగా డాక్టర్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎండీపీ రాజా, కోశాధికారి డాక్టర్ జీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ కిషన్, శ్రీధర్, జ్ఞానేశ్వర్, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ జి.విజయ్‌కుమార్, వెంకటరమణ, మహేష్‌లు నియమితులయ్యారు. అంతర్జాతీయ సర్జన్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుర్వేద వైద్యులు సుశ్రుత దినోత్సవంగా నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

జీవో 46ను రద్దు చేయాలి

లాలాపేట: పాత పద్ధతిలోనే పోలీసు ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని, జీవో 46ను రద్దు చేయాలని ఓయూ జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తూ ఆదివారం ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట పలువురు అభ్యర్థులు మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసు బోర్డు ప్రకారం క్వాలీఫై అయిన వారికి ఈ జీవో వల్ల తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ జీవో ప్రకారం ఫలితాలు ప్రకటిస్తే అనేక మందికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 46 జీవోను రద్దు చేయాలని లేకపోతే అసెంబ్లీ, డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, మధు, ప్రవీణ్,ఆకాష్, భీమ్‌సేన్ పాల్గొన్నారు.

'బ్లూ ఎకానమీ అండ్ ఇండియా'పై ఉపన్యాసం


కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్లు

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'బ్లూ ఎకానమీ అండ్ ఇండియా' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాండిచ్చేరి యూనివర్సిటీ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్, జీ–20 స్టీరింగ్ కమిటీ సభ్యులు ప్రొ. సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికాభివృద్ధికి సముద్ర తీర ప్రాంత భద్రత కోసం అండమాన్, నికోబార్ దీవుల ప్రాముఖ్యం, భారత్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. నీలి ఆర్థిక వ్యవస్థలో ఫిషరీస్, ఆక్వా కల్చర్, సముద్రపు మైనింగ్, వాణిజ్యం, ప్రయాణం, పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డా. చంద్రు, ప్రొఫెసర్లు సతీష్ చంద్ర, శ్రీలత బోస్, జేఎల్ఎన్‌రావు, కృష్ణకుమార్, చలమల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఓట్ల పునరుద్ధరణకు కృషిచేస్తా


బస్తీవాసులతో మాట్లాడుతున్న క్రిశాంక్

రసూల్‌పురా: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో తొలగించిన ఓట్లను పునరుద్ధరించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నారు. 17వ బస్తీ నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి ఆయన రసూల్‌పురా శ్రీలంకబస్తీలో బస్తీనిద్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భూగర్భ డ్రైనేజీ, రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్నారనే సాకుతో ఓటుహక్కు తొలగించడం ద్వారా రసూల్‌పురాలోని పలు బస్తీల్లో అభివద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నసీర్, వహాబ్, సజ్జాద్, తాజ్, నయీం, ఫహీం, యూనస్, సమీర్, మినహాజ్, అస్లాం, మోని, రఘు, సాయి పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం


ప్రభాస్

అడ్డగుట్ట: తల్లి మందలించిందని ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ దయాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈస్ట్ మారేడుపల్లిలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన ప్రభాస్(19) సోఫా రిపేర్ పని చేస్తుంటాడు. కొంత కాలంగా దురలవాట్లకు బానిసైన ప్రభాస్‌ను తల్లి మందలించింది. శనివారం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి ఎంతకీ రాకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బోనం.. సమర్పణం

● భక్తి శ్రద్ధలతో బోనాల ఉత్సవాలు ● శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు


బోనంతో వస్తున్న కార్పొరేటర్ హేమ

తెలంగాణ 'పల్లె' సంస్కృతి నగరంలో శోభిల్లింది. బోనాల పండుగ పురస్కరించుకుని తెలంగాణ సంప్రదాయం వెల్లివిరిసింది. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ఆషాఢమాసం ఆఖరి ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. మహిళలు బోనాలతో ఆయా ఆలయాలకు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఘటాల ఊరేగింపులో పిల్లలు, యువకులు, పెద్దలు చిందేశారు. అమ్మవారి పరిసరాలు డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల నృత్యాలతో వెల్లివిరిసింది. ఆలయాలకు వచ్చే భక్తులకు కోసం ఆలయాల కమిటీలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఆలయాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. –సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం


బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్


బేగంపేట ప్రకాష్‌నగర్‌లో భూలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు


చిలకలగూడ కట్టమైసమ్మకు బోనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్


చిలకలగూడ కట్టమైసమ్మ నల్లపోచమ్మ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు


బోనాలు సమర్పిస్తున్న భక్తులు


మధురానగర్ బంగారుమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని, ఆలయ చైర్మన్ పవన్‌కుమార్


బల్కంపేట ఎల్లమ్మకు బోనం సమర్పించిన ఈఓ అన్నపూర్ణ


నృత్యాలు చేస్తున్న హిందూ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న జై తుల్జా భవాని సంఘం సభ్యులు


సుభాష్‌నగర్‌లో అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు


పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


మావురాల ఎల్లమ్మ దేవాలయంలో భక్తుల సందడి


బేగంపేట కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మర్రి శశిధర్‌రెడ్డి


కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వల్లారపు శ్రీనివాస్


చిలకలగూడ కట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బండా కార్తీకరెడ్డి, చంద్రారెడ్డి






సనత్‌నగర్‌లో బోనమెత్తుకుని వెళ్తున్న ఓ కుటుంబం


రామస్వామి కంపౌండ్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ హేమలత


అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ నేత డాక్టర్ రవీందర్‌గౌడ్


రసూల్‌పురా కట్టమైసమ్మ ఆలయం వద్ద పూజలో మన్నె క్రిశాంక్


రసూల్‌పురా నల్లపోచమ్మ ఆలయం వద్ద పూజలో శ్రీగణేశ్


బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న భానుక నర్మద


బోయిన్‌పల్లిలో అమ్మవారిని దర్శించుకున్న మర్రి రాజశేఖర్ రెడ్డి


రసూల్‌పురాలో..


పికెట్‌లో అమ్మవారిని దర్శించుకున్న పిడమర్తి రవి, బోర్డు సభ్యుడు రామకృష్ణ


పూజల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్


మారేడుపల్లిలో..


దీక్షా శిబిరంలో కూర్చున్న ఎమ్మెల్యే ఈటల

ఆస్పత్రి ఏర్పాటులో నిర్లక్ష్యం తగదు

లాలాపేట: ప్రజలకు కనీసం వైద్య సదుపాయాలను అందించే హాస్పిటల్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. చేయిచేయి కలుపుదాం భవిష్యత్ తరానికి హాస్పిటల్ నిర్మిద్దామంటూ మాణికేశ్వర్‌నగర్ అఖిల పక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షల్లో ఆదివారం ఈటల సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్ కోసం దాదాపుగా వంద రోజులకు పైగా రిలే దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోడం దారుణమన్నారు. విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు ప్రజలకు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఆలకుంట హరి, ఓర్సు శేఖర్, కృష్ణ, పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించాలి

లాలాపేట: రాష్ట్ర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాలలను పునరుద్ధరించాలని మంచిర్యాల జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ చైర్మన్ కొమ్ము అశోక్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజు యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలు, సీజనల్ వ్యాధుల నుంచి టీకాలు, నట్టల మందులు తదితర సమస్యలను బాల్‌రాజు యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలను సీఎం కేసీఆర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా బాల్‌రాజు హామీ ఇచ్చారన్నారు.